## ఎన్నికల ప్రచారం లో దూసుకుపోతున్న కెపి ఫ్యామిలీ



అగ్ని న్యూస్, మార్కాపురం: గిద్దలూరు నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జునరెడ్డి ఫ్యామిలీ ఎన్నికలప్రచారంలో దూసుకుపోతున్నారు. కెపి నాగార్జునరెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, వారి సోదరి పద్మవతి, వైస్ చైర్మన్ ఖాతా దీపిక ,11వ వార్డు ఇన్చార్జి బెల్లం రమాదేవి, మహిళా అధ్యక్షురాలు బండారు నిర్మలాదేవి, 6వార్డ్ కౌన్సిలర్ సునీత, 4 మరియమ్మ కౌన్సిలర్ సర్పంచ్ రాజమ్మ, కౌన్సిలర్ దొంత లక్ష్మీదేవి, వైసిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి,18 వార్డ్ కౌన్సిలర్ షేక్షావలి నరసింహారెడ్డి, పాలకవీటి బాల చెన్నయ్య, సుబ్బారెడ్డి,నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మార్చి : 24 | ఆదివారం | సంపుటి : 29 | సంచిక : 63


## జంకె 'కోట'కు బీటలు

### టీడీపీలో చేరిన చాగంటి



అగ్నిన్యూస్,మార్కాపురం : మార్కాపురం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. వైకాపా జిల్లా అధ్యక్షులు,ఏపిఐఐసి ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి స్వగ్రామం వేములకోటలో వైకాపాకు షాక్ ఇచ్చారు,, అక్కడి నాయకులు. చాగంటి సుబ్బారెడ్డి ఆయన అనుచరులు దాదాపు 100 కుటుంబాల వారు వైకాపాను వీడి టీడీపీలో చేరారు. ఎంపి అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో శనివారం వేములకోటకు చెందిన 100 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. జంకె స్వగ్రామంలో వైకాపాకు ఎదురు దెబ్బ తగలడంతో మండల వైకాపా వర్గాలు నివ్వెరపోతున్నాయి. గతంలో వేములకోట నుండి వైకాపాకు మెజార్టీ రాగా, ఈ సారి టీడీపీ మెజార్టీ ఓట్లు పొందే అవకాశం ఉందని సమాచారం. జంకె వెంకటరెడ్డి వర్గానికి చెందిన కొందరు నాయకులు చాగంటి కి నడుమ ఉన్న వైరమే పార్టీ మారడానికి కారణంగా కనిపిస్తుంది. గత వారం రోజులుగా సుబ్బారెడ్డి పార్టీ మారుతారనే సమాచారం ఉన్నా, జంకె దీనిని సరిచేసుకోలేక పోవడం పట్ల పార్టీ వర్గాలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి.

## జగన్ కోసం ఏడుమంది వాలంటీర్లు రాజీనామా

### సంచలనంగా మారిన వాలంటీర్ల రాజీనామాలు



అగ్నిన్యూస్,మార్కాపురం : మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలలో పనిచేసే 7 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఇవ్వడం తెలిసిందే. 2024లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో వాలంటీర్లు రాజీనామా చేసి, ఎన్నికల ప్రచారం లో పాల్గొంటామని ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్ కు వారు రాజీనామా పత్రాన్ని అందజేశారు.కాగా వాలంటీర్ ల రాజీనామా జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. వాలంటీర్లుగా రాజీనామా చేసిన వారిలో రాచకొండ రమణయ్య, షేక్ రఫి, మోతుకూరి రామిరెడ్డి, కేలం శివారెడ్డి, షేక్ ఇబ్రహీం, దుద్దుకూరి లక్ష్మీనారాయణ, తురక ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వీరు ఎమ్మెల్యే అభ్యర్థుల వెంట ప్రచారంలో ఉండడం, పత్రికల్లో కథనాలు రావడం,దీనితో ఎన్నికల కమీషన్ వీరిని సస్పెండ్ చేస్తున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో వాలంటీర్లు రాజీనామా చేసి, జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఇన్నాళ్ళుగా వాలంటీర్లుగా ప్రజలకు సేవ చేశామని, అలాంటి గొప్ప అవకాశం కల్పించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని వారు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో తాము వాలంటీర్లుగా రాజీనామా చేసి ప్రచారంలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసిందని తెలిపారు. మేము ఇంటింటికి వెళ్ళి, సంక్షేమ పథకాలను ఇండ్లలో అందేలా పనిచేశామన్నారు. పేదవారికోసం పనిచేశామనే తృప్తి ఉందని, అలాంటి గొప్ప అవకాశం కల్పించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే తమ కర్తవ్యమన్నారు. మార్కాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు వ్యాఖ్యానించారు. దొంగచాటుగా, భయపడుతు పనిచేయడం కన్నా, రాజీనామా చేసి, నిజాయితీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. తమ రాజీనామా పత్రాలను ప్రభుత్వం ఆమోదించాలని విజ్ఞప్తిచేశారు. జిల్లాలో మార్కాపురం వాలంటీర్లు చేసిన రాజీనామాలు కలకలం రేపాయి. వైకాపా విజయానికి వారు పడుతున్న తాపత్రయాన్ని బహిర్గతంచేశాయి.

### జనసేనాని కాశీనాథ్‌తో

## టీడీపీ నేత మాగుంట బేటీ



అగ్నిన్యూస్,మార్కాపురం: జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్‌తో ఎంపి మాగుంట తనయుడు, టీడీపీ నాయకులు మాగుంట రాఘవరెడ్డి బేటీ అయ్యారు. శనివారం మార్కాపురం వచ్చిన మాగుంట, జనసేన పార్టీ కార్యాలయంలో కాశీనాథ్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. జిల్లా రాజకీయ వ్యవహారాలతో పాటు, మార్కాపురం నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిణామాల గురించి వారిరువురు కొద్దిసేపు చర్చించారు. వచ్చే ఎన్నికలలో పొత్తు ధర్మంను అనుసరించి, టీడీపీ కూటమి అభ్యర్థుల విజయం కోసం పాటుపడాలని ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి, కాశీనాద్‌కు సూచించారు. వచ్చే ఎన్నికలలో పార్టీ నిర్ణయానుసారంగ పనిచేస్తామని కాశీనాథ్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాశీరాంసింగ్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

### వైకాపాలో చేరిన

## టీడీపీ నేత పోరుమామిళ్ళ



అగ్నిన్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణానికి చెందిన మాజీ రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు పోరుమామిళ్ళ విజయలక్ష్మి, మార్కాపురం మాజీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి చెన్నలక్ష్మిలు మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనివారం మార్కాపురం పట్టణంలోని 25వ వార్డులో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వారు, పలువురు మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం టీడీపీ నుండి వైఎస్సార్సీపీలో చేరిన మహిళా నాయకురాళ్లకు మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు పార్టీ

(మిగతా 2వ పేజిలో)

### బాలినేనిని కలిసిన

## డాక్టర్ షంషీర్ ఆలీబేగ్



అగ్ని న్యూస్,ఒంగోలు: ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ శనివారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, వైసిపి అగ్ర నాయకులు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి లను వారి వారి కార్యలయాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ బేగ్ ను మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని లు అభినందించారు. మైనారిటీల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాలని వారు సందర్భంగా డాక్టర్ మీర్జా అలీ బేగ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ ఎయంసి ఛైర్మన్ రమణారెడ్డి,బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్,మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి,పార్టీ నాయకులు బట్టగిరి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైకాపాలో చేరిన పోరుమామిళ్ళ

కండువాలు వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీ ప్రభుత్వం, జగనన్న తోనే సాధ్యమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా పార్టీ లో చేరిన వారిని అభినందించి మీకు ఎటువంటి సమస్య ఎదురైనా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్,గుంటక సుబ్బారెడ్డి,కౌన్సిలర్ లు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్




అగ్ని న్యూస్,మార్కాపురం: భారత జాతీయ ఉద్యమంలో పాల్గొని కేవలం 23 సంవత్సరాలకే దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు సర్దార్ భగత్ సింగ్ అని ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. స్థానిక పూల సుబ్బయ్య భవన్ లో శనివారం సర్దార్ భగత్ సింగ్ 98వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు.దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ నిజమైన దేశభక్తులని అటువంటి దేశభక్తుల జీవితాల గురించి తెలుసుకొని వారి స్ఫూర్తితో నేటి యువత విద్యార్థులు పోరాటాల్లో ముందుకు రావాలని రవీంద్రనాథ్ కోరారు. నేటి పాలకవర్గాలు అలాంటి త్యాగధనుల జీవితాలను బోధన అంశాలుగా మార్చటానికి ప్రయత్నం చేయకుండా జాతీయ వాదం పేరుతో యువతను విద్యార్థులను పక్కదో పట్టిస్తున్న దేశద్రోహులు అవుతున్నారని ఇలాంటి శక్తులకు భారతదేశ లౌకికవాదంలో మనుగడ ఉ ఒడకూడదని ఆయన కోరారు. లక్ష్య సాధన కోసం పార్లమెంటు బాంబులు వేసి ప్రజల దృష్టిని మళ్ళించాలని ప్రయత్నంలో భాగంగానే పార్లమెంటులో పొగ బాంబు వేసి తనకు ఉరి శిక్ష తప్పదని తెలిసి కూడా ఇన్ ఖీల్ ఆఫ్ జిందాబాద్ అంటూ నినదిస్తూ చావును సైతం చిరునవ్వుతో స్వాగతించిన అమరులైన వారి త్యాగాలు మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందే నాసరయ్య ఎస్కే కాసిం,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగం అజరామరం



అగ్ని న్యూస్, కంభం: అమరవీరుల త్యాగం అజరామరమనీ, వారి దేశ భక్తి అనిర్వచనీయమని ఎంఈఓలు బి.మాల్యాద్రి, కె.శర్వాణిలు పేర్కొన్నారు. శనివారం అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర పాలన విముక్తి, దేశ స్వాతంత్ర్యం లక్ష్యంగా ప్రాణాలర్పించిన భరత మాత ముద్దు బిడ్డలు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ చారిత్రక సత్యాలుగా భారతీయుల హృదయాలలో నిలిచి వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త చిన్ని. పద్మావతి, ఉపాధ్యాయులు శివశంకర్, మహమ్మద్ వలి, సీఆర్పీలు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నకేశవుని దర్శించుకున్న మాగుంట



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామిని శనివారం మాగుంట రాఘవరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ఈ ఓ గొలమారి శ్రీనివాస రెడ్డి, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వక్కల గడ్డ మల్లికార్జున్, వెన్న పోలిరెడ్డి ఉన్నారు.

## మాగుంట రాఘవరెడ్డిని కలిసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: బిజెపి,జనసేన, టిడిపి పార్టీ ఉమ్మడి కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డితో రాష్ట్ర బిజెపి పార్టీ ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి తన అనుచర వర్గంతో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో రాఘవ రెడ్డితో, జీవి రెడ్డి మార్కాపురం నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని సమస్యలు ఎంతో కాలం నుంచి ఇక్కడున్న ప్రజానీకాన్ని పట్టిపీడిస్తున్నాయని అదేవిధంగా మార్కాపురం ప్రజానీకాన్ని వెలుగొండ ప్రాజెక్టు ఊరించి ఉరకలేస్తుందని, మార్కాపురం జిల్లా కేంద్రం విషయంలో కృషి చేయాలని మొదలైన సమస్యలు రాఘవ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. సాను కూలంగా స్పందించిన రాఘవ రెడ్డి మార్కాపురం ప్రజానీకానికి సంబంధించిన సమస్యలు విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోనని ఈ సార్వత్రిక ఎన్నికల్లో కలిసికట్టుగా అందరూ కృషి చేయాలని అభ్యర్థించడం జరిగింది జీవీ.రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి కోసం మేము, మా అనుచరులతో మా పార్టీ తరపున గట్టి కృషి చేస్తామని మీ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తామని రాఘవ రెడ్డికి జి వి రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.

## ఇచ్చిన హామీలన్ని అమలు చేసిన ఘనత జగనన్నదే

ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాను... ఎంపి అభ్యర్థి చెవిరెడ్డినిన
గెలిపించాలని కోరిన అన్నా చైతన్య



అగ్ని న్యూస్, పొదిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టో లో ప్రకటించిన హామీలన్ని తుచా తప్ప కుండా అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచారని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. శనివారం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 5 వ వార్డులోని చిన్న బస్టాండ్ లోని లక్ష్మి శ్రీనివాస హాస్పిటల్ నుండి ప్రచార కార్యక్రమం ప్రారంభించి ఒంగోలు రోడ్డు, దాసరి గడ్డ, నేత పాలెం ప్రాంతాల్లోని పలు వీధుల్లో ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికీ అండగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి నవరత్నాల పథకాలు, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న చేయూత, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా వంటి వి కాకుండా మేనిఫెస్టో లో లేని 100 సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్న దే అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయున్ని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పొదిలి మండల, పట్టణ వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్ లు, జే సి యస్ ఇంచార్జి లు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారదులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



అగ్నిన్యూస్,ఒంగోలు : 65 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత ఒంగోలు నుంచి నెల్లూరుకు తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యం వాహనాన్ని కావలి గ్రామీణ సీఐ కావేటి శ్రీనివాస్ పట్టుకున్నారు. జాతీయ రహదారిపై కావలి మండలం గౌరవరం టోల్ ప్లాజా వద్ద ఈ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి రిజిస్టర్డ్ పత్రాలు లేని బొలేరో వాహనంతో పాటు 65 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషనుకు తరలించారు.

## నిరుపేద కుటుంబానికి ఐదువేల ఆర్థికసహాయం



అగ్ని న్యూస్, కోమరోలు: మండలంలోని పుల్లారెడ్డిపల్లి పంచాయతీ గోహరపల్లి గ్రామం నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన ఎదురు పెద్దపుల్లయ్య కు అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత సంవత్సరం పక్షవాతం రావటంతో అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్లలేని స్థితిలో బాధపడుతున్నారని రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబంగా గుర్తించి అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ కుటుంబ సభ్యుల సహకారంతో మెడిసిన్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు గ్రామస్థుల సమక్షంలో కోమరోలు మాజీ ఎంపిటిసి ముత్తుముల సంజీవరెడ్డి చేతుల మీదుగా చైర్మన్ బోనెని వేంకటేశ్వర్లు అందచేశారు. ఈ కార్యక్రమం లో సేవాసంస్థ జనరల్ సెక్రటరీ పందన బోయిన భూపాల్, కోశాధికారి సుధాకర్ యాదవ్, సభ్యులు వెంకటరామిరెడ్డి , షేక్ నబీ , బిజ్జలా తిరుమల రెడ్డి , రవీంద్ర , తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం అభివృద్ధి నా బాధ్యత

### 25వ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ అభ్యర్థి అన్నా





అగ్ని న్యూస్, మార్కాపురం: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలోని 25వ వార్డులోని గాంధీ బజారు,నెహ్రూ బజారు, వెంకట రమణ స్టూడియో బజారు, మున్సిపల్ కార్యాలయ పరిసర వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు అభ్యర్థించారు. మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. ముందుగా 25 వ వార్డులోని పలువురు వైసీపీ నాయకులు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారని, జగనన్న ప్రభుత్వంతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో సైతం ప్రస్తుత జగనన్న పాలనలో ఎనలేని అభివృద్ధి జరిగిందన్నారు. నాడు– నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్ది ఉత్తమ బోధనతో విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేశారన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నా తెలిపారు. మార్కాపురం అభివృద్దే నా మా బాధ్యత అని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఏ ఏం సి వైస్ చైర్మన్లు ,ఏ ఏం సి డైరెక్టర్ లు, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు,కో–ఆప్షన్ మెంబర్లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు, రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్ లు,కమిటీ సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, జే సి ఎస్ ఇంచార్జి లు, సచివాలయ కన్వీనర్ లు,సోషల్ మీడియా సభ్యులు,గృహ సారదులు,వైసీపీ కుటుంబ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణకు

# సహకరించండి – సీఐ



అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ప్రజలు, పోలీసులకు సహకరించాలని మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్‌తో కలిసి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి, ప్రజలతో మాట్లాడారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, వర్గపోరు, ఘర్షణలకు తావివ్వకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. మండలంలోని కొలభీమునిపాడు, కొత్తపల్లి, ఎల్‌బియస్ నగర్ గ్రామాలలో పోలీసులు పర్యటించారు.

### టీడీపీ నుండి 20 కుటుంబాలు

# వైసీపీ లో చేరిక



అగ్నిన్యూస్, పొదిలి: పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 5 వ వార్డులోని నేత పాలెంలో నివాసం ఉంటున్న 20 కుటుంబాలకు చెందిన టీడీపీ మద్దతుదారులు శనివారం భాను, అశోక్, దార్మాసి పెద్దన్న, రాము వాళ్ళు ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య సమక్షంలో వైఎస్సార్సీపీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ పార్టీ కండువాలు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి కృషి చేస్తామన్నారు.












అగ్ని పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.. **9441533080**

Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)